



TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE






ప్రచురణ : తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : జి రాజేష్ | సంపుటి : 03 | సంచిక : 184 | పేజిలు : 06 | బుధవారం 30 - 09 - 2026 | వెల : 4/-


# క్యూర్ పరిధిలో మరో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

- రూ.43.20 కోట్ల నిధులతో నిర్మాణం
- నాంపల్లి నియోజకవర్గంలోని రెడ్‌హిల్స్‌లో ఇందిరమ్మ టవర్‌కు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు
- లబ్ధిదారులకు ప్లాట్ల కేటాయింపు పత్రాలను మంత్రి అందజేశారు
- నాంపల్లిలో రూ.43.20 కోట్ల నిధులతో ఎల్ఐజీ ప్లాట్ల టవర్ నిర్మించనున్నారు



**హైదరాబాద్ :**

క్యూర్ పరిధిలోని 20 నియోజకవర్గాల్లో త్వరలోనే టెండర్లు పిలిచి ఇందిరమ్మ టవర్ల నిర్మాణం ప్రారంభిస్తామని గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తోందన్నారు. నాంపల్లిలో 480 ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు భూమి పూజ చేసిన పొంగులేటి పేద ప్రజల జీవిత కల సాకారం చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.క్యూర్ పరిధిలో 20 నియోజకవర్గాల్లో ఇప్పటికే భూములను గుర్తించాం. సుమారు 16 నుంచి 17 ప్రాంతాల్లో టెండర్లు పూర్తి చేశాం. రేపటి నుంచి ఇక్కడ పనులు కూడా కాంట్రాక్ట్?? వేయడానికి రెడీగా ఉన్నారు. సిటీకి గతంలో నివసించిన ప్రాంతానికి 30-40 కి.మీ దూరంలో అనాటి ప్రభుత్వం అరకొర ఇండ్లు నిర్మించిన మాట వాస్తవం. 40 కి.మీ దూరంలో ఈ పేదవారు అక్కడ నివసిస్తే, వారు అక్కడ జీవనోపాధి కోసం ఏ పని చేసుకుంటారో? లేదో? అని కూడా అనాటి పెద్దలకు ఆలోచన లేకపోవడం దురదృష్టకరం.నాంపల్లిలోని రెడ్‌హిల్స్‌లో 480 ఇందిరమ్మ ఇండ్లటవర్స్‌కు - మిగతా 2 లో

## నాతో పెట్టుకుంటే ఆధారాలు బయటపెడతా



- కేటీఆర్‌కు కవిత స్ట్రాంగ్ వార్నింగ్
- కేటీఆర్ వ్యాఖ్యలపై టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆగ్రహం
- కేసీఆర్‌పై పార్టీ వైఫల్యాలు నెడుతున్నారంటూ విమర్శలు
- కేటీఆర్ తీరు పార్టీ వ్యతిరేకం కాదా అంటూ నిలదీత
- రైతు, మహిళ పట్ల వ్యాఖ్యలపై కేటీఆర్‌పై విమర్శలు

**హైదరాబాద్ :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వైఫల్యాలను, చేతగానితనాన్ని కేసీఆర్‌పై నెట్టడం ఏంటని ప్రశ్నించారు. గుంటనక్క మైండ్‌గేమ్‌లో పడి - మిగతా 2 లో

## అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తా



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ
- నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళలతో కొట్టిస్తానన్న కొండా సురేఖ
- వరంగల్‌లో ప్రతిపక్ష నేతలకు, పార్టీలోని కొందరికి హెచ్చరిక
- ప్రతిపక్ష నేతలు గాల్లో కత్తులు తిప్పుతున్నారంటూ వ్యాఖ్య
- కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు పక్కనపెట్టాలని నేతలకు సూచన

**హైదరాబాద్ :**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ తనదైన శైలిలో రాజకీయ ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం వరంగల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళలతో దేహశుద్ధి చేయిస్తానని ఘాటుగా హెచ్చరించారు.కొంతమంది నేతల తీరుపై - మిగతా 2 లో

# ఆసియా క్రీడల్లో భారత్ కు మరో స్వర్ణం

- రిలేలో విద్యా రామరాజ్ అద్భుత ప్రదర్శన
- ఏషియన్ గేమ్స్ మహిళల 4x400 మీటర్ల రిలేలో భారత్‌కు స్వర్ణం
- కిరణ్ పహల్, పూవమ్మ, ప్రాచి, విద్యా రామ్‌రాజ్‌ల బృందం అద్భుత ప్రదర్శన
- ఉత్కంఠభరితమైన చివరి ల్యాప్‌లో బహ్రెయిన్‌పై విజయం
- యాంకర్ లెగ్‌లో అద్భుతంగా పరుగెత్తి గెలిపించిన విద్యా రామ్‌రాజ్
- ఈ క్రీడల్లో విద్యాకు స్వర్ణం, రజతం, కాంస్యంతో కలిపి ఇది మూడో పతకం




**ఢిల్లీ :**

ఆసియా క్రీడల అథ్లెటిక్స్‌లో భారత మహిళల జట్టు స్వర్ణ పతకంతో మెరిసింది. మంగళవారం జరిగిన మహిళల 4x400 మీటర్ల రిలే ఫైనల్లో భారత బృందం అద్భుతమైన ప్రదర్శనతో పసిడిని ముద్దాడింది. కిరణ్ పహల్, ఎం.ఆర్. పూవమ్మ, ప్రాచి, విద్యా - మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు




- ఆరుగురు అరెస్ట్, కీలక పత్రాలు, ఫోన్లు స్వాధీనం
- ఆరుగురు అనుమానితులను అరెస్ట్ చేసినట్లు చెప్పిన జాతీయ దర్యాప్తు సంస్థ
- ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

**ఢిల్లీ :**

అసోం, బంగాల్, కేరళ రాష్ట్రాల్లోని 16 ప్రాంతాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ మంగళవారం సోదాలు చేపట్టింది. 'జమాత్-ఉల్-ముజాహిదీన్ బంగ్లాదేశ్‌కు అనుబంధంగా ఉన్న 'ఇమామ్ మహ్మదర్ కఫిలా'కు సంబంధించిన ఉగ్రవాద కుట్ర, అసోంలో యువతను తీవ్రవాద భావజాలం వైపు మళ్లింపుపై ఈ సోదాలు నిర్వహించింది. మొత్తం 16 ప్రాంతాల్లో 10 అసోంలో, 5 బంగాల్‌లో ఒకటి కేరళలో ఉన్నాయి. విచారణ కోసం అసోంలోని బార్పేట జిల్లాకు - మిగతా 2 లో

## భారత రైల్వేలో సరికొత్త ప్రయోగం పట్టాలెక్కిన తొలి ఎల్ఎన్‌జీ రైలు

- భారతదేశపు తొలి ఎల్ఎన్‌జీ ఆధారిత రైలు సేవలు ప్రారంభం
- అహ్మదాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌తో పనిచేయడం దీని ప్రత్యేకత
- డీజిల్‌తో పాటు ఎల్ఎన్‌జీ వాడకంతో 40 శాతం ఇంధనం ఆదా అంచనా
- హైడ్రోజన్ రైలుకు భిన్నమైన టెక్నాలజీతో ఈ రైలు రూపకల్పన




**ఢిల్లీ :**

భారతీయ రైల్వే చరిత్రలో మరో కీలక ఘట్టం నమోదైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ)తో నడిచే రైలును ప్రవేశపెట్టారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉన్న సబర్మతి రైల్వే స్టేషన్‌లో ఈ నెల 27న కేంద్ర హోంమంత్రి అమిత్ - మిగతా 2 లో

## బొల్లారం ఆయుధాల చోరీ కేసులో కీలక పరిణామం

- మల్లేశ్‌కు సహకరించింది వారే..!
- మల్లేశ్‌కు గోడౌన్ కీపర్లు సహకరించినట్లు విచారణలో వెల్లడి
- వినోద్, శేషులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మల్లేశ్‌తో భారీ ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు గుర్తింపు
- మల్లేశ్ ఇంట్లో ఆయుధాలు, బుల్లెట్ల స్వాధీనం
- సీన్ రీ-కన్‌స్ట్రక్షన్ కోసం రెజిమెంట్‌కు మల్లేశ్ తరలింపు

2 లో..



## వైసీపీ నేత కాకుమాను కుటుంబానికి జగన్ పరామర్శ

- ఇటీవల కన్నుమూసిన వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్
- ఒంగోలులో కాకుమాను నివాసానికి వెళ్లిన జగన్
- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా

**అమరావతి :**

వైసీపీ అధినేత జగన్ ఈరోజు ఒంగోలులో పర్యటించారు. ఇటీవల మరణించిన పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఒంగోలులోని రాజశేఖర్ నివాసానికి వెళ్లిన జగన్, ఆయన కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని తెలియజేశారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.కాగా, విజయవాడలో సెప్టెంబర్ 21న డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ - మిగతా 2 లో

## చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు



- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్న పవన్
- గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల వేగంతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడి
- రూ.11,085 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, పండ్ల తోటల నిర్మాణం
- అభివృద్ధి పనుల నాణ్యతను ప్రజలే పర్యవేక్షించాలని పిలుపు

**అమరావతి :**

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది. రామాపురంలో జరిగిన ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, - మిగతా 2 లో

# గడ్డపార చేతబట్టి... డొంక రోడ్డుకు శ్రీకారం చుట్టి




- కొకులవారిపల్లి శ్రమదానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- శ్రమదానంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వీవీఎన్ మాధవ్
- వీబీ జీ రాంజీ శ్రామికులతో కలసి పొలాల మధ్యకు డొంక రోడ్డుకు శ్రీకారం
- కాలినడకన పల్లెపండుగ అభివృద్ధి పనుల పరిశీలన
- పూల జల్లులతో స్వాగతించిన గ్రామస్తులు
- కొత్త రోడ్లపై గ్రామంలోకి నడిచి వెళ్లిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, శ్రీ మాధవ్
- గ్రామ సచివాలయం వద్ద వీబీ జీ రాంజీ శ్రామికులతో కలసి గ్రూప్ ఫొటో

**నెల్లూరు :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ గడ్డపారలు చేత పట్టి వీబీ జీ రాంజీ పనులను ప్రారంభించారు. కొత్త డొంక రోడ్డుకు శ్రీకారం చుట్టారు. పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కొకులవారిపల్లి గ్రామంలో పొలాల మధ్యకు నిర్మించతలపెట్టిన డొంక రోడ్డుకు శ్రమదానం చేశారు. గడ్డపారలతో ముగ్గురు నేతలు - మిగతా 2 లో